# అడల్ట్స్ ఓన్లీ కథ!

# రంగులకల

**రాధా మనోహరన్**

''హలో... హలో... నేనూ మూర్తిని... దక్షిణామూర్తిని మాట్లాడుత న్నాను''

''చెప్పరా పక్షీ... ఏమిటి శేషాలు?'' అడిగాడు రవి.

''నాకు గుంటూరు ట్రాన్స్ ఫర్ అయింది''

''వెరీగుడ్! కంగ్రాచ్యులేషన్స్, ూకు పార్టీ ఎప్పుడు?''

''మంచి రూం చూడరా బా ా పార్టీ ఇస్తాను'' ప్రాధేయపడ్డాడు.

''తప్పకుండా... నువ్వు సావ ునుతో వచ్చేసెయ్యి. అన్ని ఏర్పాట్లూ నేను చూసుకుంటాః '' అభయం ఇచ్చాడు రవి.

రవి కుదిర్చిన మేడమీది గది బాగాన ుంది. కొంచెం పాతకాలపు ఇల్లు. ఎదురుగుండా మెస్. ఆఫీసులో పని ఎక్కువ ఉన్నా, మంచి ఫుడ్డూ, మంచి వసతీ- ఊరట కల్గించాయి. ఆమాటకొస్తే అన ుపురం కంటే వెయ్యిరెట్లు నయం. డాక్టర్ పార్వతీశంగారు మేడ ఓనరు.

క్రింది అంతస్థులో ఇంటి ఓనరుం ు. మధ్య దాంట్లో ఓ ఛార్టెర్డ్ అకౌంటెంట్ ఆఫీసు. పై అంతస్థులో ఒకగది. అదే నా రూము.

పార్వతీశంగారింట్లో... ఆయన, ు ున భార్య, ఇద్దరు ఆడపిల్లలూ ఉంటారు. రెండో ంతస్థులోని ఆఫీసు వాళ్ళు ఎప్పుడొస్తారో, ఎప్పుడు ుతారో తెలీదు.

మేడమీద గదిలో- నేను...ఒంటరి ..

ఆరోజు ఆఫీసుకి సెలవు.

ఆలస్యంగా నిద్రలేచి, బద్ధకంగా కా క్ర మాలు ముగిస్తూ మందకొడిగా లేజీగా ుపుతున్నాను.

కిటికీలో పెద్ద అద్దం పెట్టి తీరిగ్గా ంగ్ చేసుకుంటున్నాను.

'ఏ భాయ్...జరదేఖ్‌కే చలో

ఆగేభీ నహీ...పీచే భీ నహి

ఏ భాయ్....జరదేఖ్‌కే చలో' టేప్ కార్డర్ లోంచి పాట వినిపిస్తోంది.

కిటికీలోంచి ఓ అద్భుతమైన దృశ్యం కనిపించింది. మనసులోనే రవికి ధన్యవాదాల ెప్పుకున్నాను. ఇంత మంచి రూం ఇప్పించిన ుకు వాడికి నేను ఎంతో రుణపడి ఉన్నాను.

క్రింద ఒక అసాధారణ దృశ్యం...

మరపురానిది...మరువలేనిదీ...

నభూతో నభవిష్యతీ అన్నట్లుంది

క్రింద బాత్రూంలో ఓ అందమైన అమ్మాయి...

దాదాపు నగ్నంగా స్నానం చేస్తోంది ఈ మాట అబద్ధం కాదు. నూటికి నూరుపాళు నిజం. ఆమాట కొస్తే...తల్లితోడు. ఇంత ఇల్లు కట్టిన ుప బాత్రూమ్‌కి రేకులు ఎందుకు వేసుక లేదు? అనడిగితే నా దగ్గర సమాధాన లేదు. బహుశా వీలుపడలేదేమో అని ెపెట్టుకున్నాను.

అమ్మాయి మాత్రం సూపర్.

అతిలోకసుందరి అపురూప లావణ్యవతి.

అందాల రాశి.


పాలూ మీగడలు కలిపి చేసిన వెన్నెల బొమ్మ.

నేను రచయితను కాదు కాబట్టి ఇంత కంటే వివరంగా చెప్పలేకపోవచ్చు. నా కళ్లకి ఆ పిల్ల అప్సరసలా...జిగ్గుమని మెరిసే మెరుపుతీగలా కనిపించింది.

పసుపుపచ్చని నిమ్మ పండు రంగు శరీరచ్ఛాయ. వత్తయిన పొడవాటి శిరోజాలు. విశాలమైన నుదురు...బాగా వంగిన విల్లులాంటి కనుబొమలు. చేపల్లాంటి విశాలమైన కళ్ళు...

అచ్చం సంపెంగ మొగ్గలాంటి ముక్కు.

గులాబీరంగు చెక్కిళ్ళు...



శ్రీకారాల్లాంటి చెవులూ, శంఖంలాంటి మెడ.

ఎత్తయిన వక్షోజాలు బరువుతో ఎగసిపడుతున్నాయి.

సన్నని నడుము...అరటి బోదెల్లాంటి కాళ్ళు...సన్నటి నాజూకైన చేతులు..ఆ అందాన్ని ఆస్వాదిస్తూ నన్ను నేను మర్చిపోయాను.

ఊహాలోకాల్లో విహరిస్తున్నాను. బలవంతంగా ట్రాన్స్‌ఫర్ చేసిన యమధర్మరాజు లాంటి ఆఫీసరు అత్యంత ఆత్మీయుడిలా కన్పిస్తున్నాడు. ఆహా! ఏం అదృష్టం. అదీ లక్కంటే!

అందంగా, ఆకర్షణీయంగా ఉండి పీజీ చదువుతున్న ఇరవై నాలుగేళ్ల అమ్మాయి. అందాలు ఒలకబోస్తూ సొగసులు..సోపుతో రుద్దుకుంటూ...క్లియర్‌గా చూసే భాగ్యం ఈ దేశంలో ఎంతమందికి కల్గుతుంది. కనీసం ఒక శాతం

కూడా కష్టమే!

★ ★

ఓరోజు ప్రొద్దున్నే ఆ అమ్మాయి నా ( ంకి నేరుగా వచ్చింది.

నా డైరీలో సువర్ణాక్షరాలతో రాసుకో: )న రోజు అది. ఇలాంటి అవకాశాలు చాల్లా అరుదుగా వస్తాయి. అదృష్టదేవత ఒ -సారే తలుపు తడుతుంది. తెరిస్తే సరే. లేకపోతే ఇంతే సంగతులు. మళ్లీ ఛా రాకపోవచ్చు. లేక ఛాన్సుకి ఏళ్ళూ పూళ్ళూ పట్టవచ్చు. చెప్పలేం.

''ఎక్స్‌క్యూజ్‌మీ....'' వీణ మీటినట్ ది ఆ కంఠధ్వని.

''కమిన్...'' అన్నాను గంభీరంగా.

''నా పేరు మనోరమ. డ్యాక్టర్ పార్వతీ గారి అమ్మాయిని. యూనివర్శిటీలో ఎం. సి. ఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నాను. ర్వాళ మా నాన్నగారి బర్త్ డే. మీరు..మా ఇంటికి భోజనానికి రావాలి.' ంది ఆ అందాల వెన్నెలబొమ్మ.

ఛాన్సు వదులుకోవడం ఇష్టం లేక పిలి దే తడువుగా భోజనానికి వెళ్లాను. ఇంట్లో అందరూ పరిచయం అయ్యారు నోరమ కళ్లతో మాట్లాడగల శక్తిగల పద్మినీజాతి స్త్రీ. చెల్లెలు సౌదామిని ఫర్వా ు. అంతగత్తే కానీ రంగు తక్కువ.

వాళ్ల ఇల్లు అలంకరణ వారి ఆప్యాయ ూ బాగున్నాయి. ఎవరో ఆప్తుల ఇంటికి వెళ్లినట్లుంది.

★ ★ ★

ఆ రాత్రి నాకు నిద్ర పట్టలేదు. కళ్ళు చినా రమా...మూసినా రమే. వీనస్ విగ్రహం ంటి రమ...రారా!...అని పిలుస్తోంది. ఇది కల నిజమా! లేక మగతలో కల్గిన భ్రమా? స్పష్టంగా తె ు.

కానీ అదొక మధురానుభూతి. అని నీయ మైన ఆనందహేల. చెప్పలేని స్వీట్ ఫీలింగ్

వెన్నులో సన్నటి పాము ప్రాకినట్లు ఒ గగుర్పాటు...శరీరం బరువెక్కింది. రెక్క లొచ్చి ఎగురుతున్న అనుభవం. దూదిపిం జలా తేలిపోతున్న మనస్సు...వస్తువులన్నీ పంచరంగుల్లో కనిపిస్తున్నాయి. రమ నా కౌగిట్లో ఇమిడిపోయింది. వేడి నిట్టూ ర్పులు..నిశ్శబ్దం...ఏవో గుసగుసలు. చెవుల వెనుక నుంచీ వేడి ఆవిరి వస్తోంది. చేతులు ఎప్పుడూ స్పర్శించని ప్రదేశా లను తాకుతున్నాయి. ఏదో మెత్తని...తియ్యని అనుభవం. ఆనం దపు అంచులు దాటిన పయనం. అను రాగం అంబరాన్ని చుంబించిన శుభవేళ. ప్రపంచాన్ని జయించినంత ధైర్యం.

ఇంతలో పెద్దగాలి...హోరున వర్షం...ఆనందపు వెల్లువ. పరమానంద వరద ఉధృతి...చెప్పలేనంత శక్తి జనించిం వర్షం తగ్గింది. నిర్మలాకాశం...వెదజల్లిన త్రాలు...నిండు పున్నమి చంద్రుడు...ఉ స్తున లేచి పడుతున్న సాగరతరంగాలు...

నా పక్కన మనోరమ అర్ధనిమీలిత నే లతో ఆదమరిచి నిద్ర పోతోంది.

ఎంత మధురమైన కల.

క్షణంలో కరిగిపోయింది.

మెలకువ వచ్చింది.

ఇంతా చేస్తే అర్ధరాత్రి ఒంటి గంట. మళ్లీ నిద్రపట్టలేదు.

నేనొక దృఢనిశ్చయానికొచ్చాను.


ఆరు నూరయినా నూరు ఆరయినా మనోరమని పెళ్లి చేసుకోవాలి. తప్పదు.

తెల్లవారినా రాత్రి కల తాలూకు జ్ఞాపకాలు వెంటాడుతున్నాయి. అదొక ట్రాన్స్. దానిలోంచి బయటికి రావడానికి కొంత సమయం కావాలి.

''ఈ విషయంలో నువ్వు నాకు హెల్ప్ చెయ్యాలి. రవీ నీ రుణం ఉంచు కోను. పార్వతీశంగారితో మాట్లాడి నాకూ రమకీ పెళ్లయ్యేటట్లు చూడు. అది నీ బాధ్యత'' ఆవేశంగా చెప్పాను.

## అందాలభామ ఆరాటం

**కథక్ నృత్యం నేర్చుకుని తన శరీరాన్ని వింటిలా మార్చుకుంది బాలీవుడ్ భామ సెలీనాజైట్లీ. ఫర్దీన్‌తో కలిసి నటిస్తున్న జానాషీన్ చిత్రంలో ఆమె రెండు పాటల్లో ఈ రకమైన అద్భుతమైన నృత్య భంగిమలతో కనిపించనుంది. ఈ పాటలకి హాలీవుడ్ కొరియోగ్రాఫర్లు సీజర్, అల్వినాలు దర్శకత్వం వహిస్తున్నారు. ముందు ముందు సెలీనా తన నృత్యంతో అందర్నీ ఆకట్టుకోవాలని తెగ ఆరాటపడుతోంది.**



''చూద్దాం...నా శాయశక్తులా ప్రయత్నిస్తాను. తర్వాత పైవాడి దయ, నీ ప్రాప్తం. అయినా భువిలో జరిగే పరిణామాలు దివిలో నిర్ణయించబడతాయం టారు. మనం నిమిత్తమాత్రులం...నీకు రాసి పెట్టుంటే ఎవ్వరూ ఆపలేరు. లేకపోతే ఎవ్వరూ చెయ్యలేరు'' ఫిలా సాఫికల్‌గా మాట్లాడాడు రవి.

రవి...డ్యాక్టర్ పార్వతీశంగారితో మంతనాలు జరుపుతు న్నాడు. ఈలోగా నేనూ రమా మరింత దగ్గరయ్యాం. సిని మాలు, షికార్లు, పిక్నిక్‌లు...ప్రెజంటేషన్స్...ఫోన్లో గంటల తరబడి స్వీట్ నథింగ్స్....

ప్రేమ ముదురుపాకాన బడింది.

★ ★ ★

ఆరోజు వంట్లో నలతగా ఉంటే ఆఫీసుకెళ్లలేదు. మనో రమ మేడ మీదకొచ్చింది.

''ఏమిటీ నిద్ర...కుంభకర్ణుడి బ్రదర్‌లా''

''నిద్రకాదు రమా, ఆలోచనలు. నా మనసుని తొలుస్తు న్నాయి'' అన్నాను కొంచెం చిరాగ్గా.

''అంత సీరియస్ ఆలోచన ఏమిటో తెలుసుకోవచ్చా'' రమని దగ్గరకు తీసుకున్నాను.

''ఛా...బాగుండదు ఎవ్వరైనా చూస్తే...''

''చూడకపోతే ఫరవాలేదన్నమాట''

★ ★ ★

రెండు శరీరాలు ఏకమయ్యాయి. ఒకరి నుంచీ ఒకరికి వేడి ప్రవహిస్తోంది. వెయ్యి వాట్ల కరెంటు షాక్ కొట్టినట్లు వళ్లంతా తిమ్మిరి. మనసంతా ప్రేమ వర్షంతో తడిసిపోయింది. కాలం ఘనీభ వించింది. హృదయం లయ తప్పింది. తెలియని కూనిరా

గాలు... ఆత్మలు వశం తప్పాయి. ఇద్దరం ప్రక్క ుద వాలిపోయాం.

మెలకువ వచ్చేటప్పటికి తెల్లవారిపోయింద

ప్రక్కన ఎవ్వరూ లేరు.

నాకు భయం... జరిగింది నిజమా కాదా.

కలకాదని బుద్ధి చెప్తోంది. నిన్న రాత్రి రమ ో గడిపావని మేధస్సు గుర్తుచేస్తోంది.

నాలో ఏదో గిల్టీ ఫీలింగ్ చోటుచేసుకుంద ఏం చెయ్యాలి క్షమార్పణ కోరాలో? పెళ్లి చేసుకోవాలో?

మనసు పరిపరివిధాల పోతోంది. అది కళ్ల లేని గుర్రం.

మెడికల్ లీవు పెట్టి రూం దాటటం లేదు రమ యూనివర్శిటీకి వెళ్లడం మానేసింది. ఇంత జరిగినా పార్వతీశం కుటు ుసభ్యులకి అసలు ఏం పట్టడం లేదు. రోజూ రమ మేడమీదకి వస్తోంది. నేను ుంత్రముగ్ధుడిలా ఆమె ఒడిలో వాలిపోతున్నాను. ప్రేమ ప్రయాణం సాగిపోత ది. గాఢమైన కాంక్ష... తీవ్రమైన

### షమితా తెలివి

'ఒకే తల్లికి పుట్టినంత మాత్రాన ఒకరి అలవాట్లు మరొకరి ఉండాలని లేదు. ఒకరికున్న ఇమేజ్ మరొకరికి రాదు. ఎవరి టాలెంట్ వారిది' అంటూ వేదాంతం చెబుతోంది శిల్పాశెట్టి సోదరి షమితాశెట్టి. ఇండస్ట్రీలో పరిస్థితుల్నిబట్టి మన విజయం ఆధార పడి ఉంటుందంటోంది. కరిష్మా, కరీనాల్లా మీరెందుకు సక్సెస్ కాలేకపోతున్నారని అడిగినప్పుడు ఇలా మాట్లా డింది. బాలీవుడ్‌కొచ్చిన కొంతకాలానికే ఇక్కడి పరిస్థితుల్ని బాగా ఆకళింపు చేసుకున్నట్టుంది.



లాలస... కొంటె మాటలు... చిలిపి చేష్టలూ దాటిపోయాయి. శరీరాలు స్వర్గపుటంచులు చూస్తున్నాయి. ఆకాశంలో సప్తవర్ణాల హరివిల్లు విరుస్తోంది. తెల్లని బొండు మల్లెలు విచ్చుకుంటున్నాయి. నెమలి పురివిప్పి నాట్యం చేస్తోంది. కోయిలమ్మ కూస్తోంది. మంచు బిందువులు మెల్లిగా చెట్ల ఆకుల నుంచీ నేలపై రాలుతున్నాయి. కమ్మటి గులాబీ అత్తరు గుబాళింపులు వాతావరణం అంతా వ్యాపిస్తోంది. స్వాతి చినుకు ముత్యపు చిప్పలో పడుతున్నాయి. తొలకరి వర్షానికి నేల తడిసిన వింత వాసన. చేపలు చెరువులో ఈదుతున్నాయి. పక్షులు ఆకాశంలో ఎగురుతున్నాయి.

కాలచక్రం తిరిగిపోతోంది.

మనోరమ వస్తోంది.

''హాయ్..'' పల్కరించాను.

''హాయి లేదు.. గీయి లేదు.. మీవాళ్ళకి ఫోన్ చేయండి మనం అర్జెంటుగా పెళ్లి చేసుకోవా...'' కస్సుమంది రమ.

నా పల్స్ రేట్ పెరిగింది.

వళ్ళంతా చెమటతో తడిసింది.

అది నేనూహించని పరిణామం.

''అసలు విషయం చెప్పు'' బ్రతిమాలాను.

''నాకు నెల తప్పింది'' రమ మాటల్లో భయం లేదు.

నేను షాకయిపోయాను.

''మనం పెళ్లి చేసుకోవాలి తప్పదు'' అంది రమ.

★ ★ ★

జరిగిందంతా పూసగుచ్చినట్లు రవికి చెప్పాను. రవి హైదరాబాద్ ఫోన్ చేసాడు. అమ్మానాన్న వచ్చారు. ఇంత జరిగినా పార్వతీశంగారి కుటుంబంలో అసలు ఆతృత లేదు. ఆశ్చర్యం వేసింది.

''అమ్మాయికేం.. లక్ష్మీదేవిలా వుంది'' అంది అమ్మ.

''మేడ్ ఫర్ ఈచ్ అదర్'' అన్నారు నాన్నగారు.

గుళ్ళో పెళ్లి గుట్టుచప్పుడు కాకుండా గడిచిపోయింది.

హనీమూన్‌కి బెంగుళూర్ వెళ్ళాం. హోటల్ రూంలో రమలో కొత్త అందాలు కనిపించాయి.

తెల్లటి జరీ చీర..

తలనిండా మల్లెపూలు..

చేతుల నిండా గాజులు..

పెర్ఫ్యూమ్ వాసనలు..

ఆప్యాయంగా రమని దగ్గరకు తీసుకున్నాను.

''నేను అదృష్టవంతుణ్ణి'' గొణిగాను.

''కాదు నేను లక్కీ'' నసిగింది రమ.

★ ★ ★

తిరిగి రాగానే రవి కలిశాడు.

''ఎలా వుంది మేరీడ్ లైఫ్?''

''బాగుంది, చాలా బాగుంది''

''సరిగ్గా క్రిందటేడు అదే రూంలో నేను దిగాను. అదే బాత్రూమ్‌లో స్నానం చేస్తున్న అనూరాధని చూసాను. అయిదో అమ్మాయి. కథంతా మామూలే. అనూరాధని పెళ్లి చేసుకున్నాను. నా పైన నల్గురు బకరాలున్నారు. వాళ్ళు సీతనీ, సావిత్రినీ, అనసూయనీ, ప్రియంవదనీ పెళ్లి చేసుకున్న బకరాలు. నేను అయిదు, నువ్వు ఆరు. నీ తర్వాత వచ్చే వాడు ఏడో అమ్మాయి సౌదామినిని చేసుకుంటాడు'' రవి మాటలు ఈటెల్లా తగిలాయి.

''అయితే ఈ ప్రేమంతా నాటకమేనా?''

''అదంతా నాకు తెలీదు. నేను చెప్పింది నిజం''

నాకు తల తిరుగుతోంది.

ఇంటికొచ్చాను.

మనోరమ ఎదురయింది.

నాకు కళ్ళు మసగబారాయి.

మాట్లాడకుండా వెళ్ళి పరుపుమీద పడ్డాను.

హాయిగా నిద్రపోవాలి. ఇదంతా నటన.

ఏడో పెళ్లి కొడుకూ సౌదామినీ గుసగుసలాడుకుంటూ వుండచ్చు. అయినా నాకెందుకు. ☆